# చదువుకున్న కోడలు

సి.వి. సర్వేశ్వర శర్మ
కుమారి చావలి శ్రీవాణి

'అమ్మా! ఆర్డరు వచ్చింది!' సంతోషంగా చెప్పాడు వినాయకరావు.

'వచ్చిందా! ఎంతమంచి మాట చెప్పావు!' తాయారమ్మ పరమానంద భరితురాలయ్యింది.

'ఈ ఊళ్లో బ్యాంకులోనే ఉద్యోగం' తల్లి చేతిలో కవరు, కాగితాలు ఉంచాడు.

తాయారమ్మ ఆకాగితాలు చూసింది. వినాయక రావుకు ఎంతో తృప్తిగా ఉంది. ఆమె కాగితాలు చదివి అర్థం చేసుకో గలదో లేదో అతనికి అనవసరం

వినాయకరావు ఏడాది క్రితం బి. ఎ. పాసయ్యాడు. తాయారమ్మ, సంగమేశ్వర రావుల ఏకైక సంతానం. అదృష్టం బాగుంది ఏడాది తిరక్కుండా ఊళ్లో బ్యాంకులో ఉద్యోగం వచ్చింది.

సంగమేశ్వరరావు ముభావి. తన గొడవ తనదేగాని ఇతరులు అంటే ఎవరో కాదు ఇంట్లో భార్య, కొడుకుల విషయం కూడా ఎక్కువగా పట్టించుకోడు

తాయారమ్మ వచ్చీ రాని చదువుతో సంగమేశ్వర రావుతో జీవితం ప్రారంభించింది కొడుకు పుణ్యమా అని ఇంగ్లీషు పుస్తకం కూడబలుక్కుని చదవ గల్గుతుంది గాని అర్థం చేసుకునే స్థాయికి మాత్రం రాలేకపోయింది

తాయారమ్మది వింత మనస్తత్వం కబుర్లు చెప్పడం ఆమెకు మహాసరదా తెలుగు కథలు, నవలలు ఎడతెరిపి లేకుండా చదివేస్తుంది తనపరంగా ఆలోచించుకోవడంలో మంచి ఘటికురాలు.

'అమ్మా కూరలో ఉప్పు సరిపోలేదు. పప్పు కొంచెం మాడింది' వినాయకరావు అన్నం తింటూ అన్నాడు.

'ఉద్యోగం వచ్చింది కదా! నా చేతివంట ఆలాగే ఉంటుంది నీ పెళ్లాం వచ్చిన తరువాత బాగా వంట చేసి పెడు తుందిలే' కొడుకుని ఆప్యాయంగా చూస్తూ తాయారమ్మ అంది

'బలేదానివే అమ్మా! ఎప్పుడో నా పెళ్లయి పెళ్లాం వచ్చేదాకా మాడిన పప్పు, ఉప్పులేని కూర, పులిసిన పెరుగు వేసి అన్నం పెడుతూ ఉంటావా?' వినాయకరావు అడిగిన ప్రశ్నకు ఆమె తృళ్లి పడింది

'నావంట గురించి అంత ఆలోచిస్తున్నావా? ఈ రోజున ఏదో పరాకులో ఉండడం వల్ల పప్పుమాడిందిరా తల్లి అనునయంగా చెప్పింది.

రాత్రి వినాయకరావు సినిమాకు వెళ్లాడు. భోజనం చేస్తూంటే భర్తకు కొడుకు గురించి చెప్పింది తాయారమ్మ


ఈ ఊళ్లోనే ఉద్యోగం వచ్చింది చెప్పాడు' సంగమేశ్వరరావు అన్నాడు

వినాయకకు పెళ్లి చేసేద్దాం! ఏమంటారు?' అడిగింది సంగమేశ్వరరావు మాట్లాడలేదు

'ఏమంటారు' మళ్లీ అడిగింది

'నేను ఏమంటాను అలాగే' చిరునవ్వుతో తాయారమ్మ కేసి చూసి అన్నాడు

కంచంలో చెయ్యి కడుక్కుంటూ అడిగాడు



'మీ అన్నయ్య కూతుర్ని వినాయకకు చేసుకుందామనా?'

'ఎవరయినా నాకిష్టమే! నా ఇష్టం కన్నా వాడి ఇష్టం ముఖ్యం' తాయారమ్మ కొడుకు మీద తన వాత్సల్యాన్ని ప్రదర్శిస్తూ చెప్పింది

'మీకు కావలసినట్టు చేసుకోండి'

సంగమేశ్వరరావు పచ్చ జెండా ఊపేశారు

వినాయకరావు ఉద్యోగంలో జేరాడు

పని కొత్త. చదివింది బి ఎ

మెల్లి మెల్లిగా పనికి అలవాటు పడుతున్నాడు

కొడుక్కి పెళ్ళి చేస్తామని తాయారమ్మ అందరితోనూ చెబుతోంది చుట్టు ప్రక్కల వాళ్ళు తమ బంధువుల్లో ఆడపిల్లల తండ్రులకు ఉత్తరాలు రాసేస్తున్నారు

వినాయకరావు పెళ్ళి చేసుకునేందుకు ఇష్టపడ్డాడు అభ్యంతరం చెప్పలేదు కాని మేనరికం మంచిది కాదని దాని వల్ల ఏవో ఇబ్బందులు వస్తాయని శాస్త్రీయంగా దానికి కారణాలు చెబుతారని తల్లికి చాలా విషయాలు ఆమెకు అర్థం అయినా కాకపోయినా చెప్పాడు

తాయారమ్మకు ఒక్క విషయం మాత్రం అర్థం అయ్యింది

వినాయక మేన మరదల్ని చేసుకోదల్చుకోలేదు

'ఎలాంటి అమ్మాయిని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నావు?' తాయారమ్మ అడిగింది

'గ్రాడ్యుయేట్ అయి ఉండాలి అందంగా ఉండాలనే విషయం మామూలే కదా?'

'చదువుకున్న కోడలు ఇంటికి నిండు నీ ఇష్టం వచ్చినట్టు చేస్తాం'

తాయారమ్మ సంబర పడుతూ భర్తకు కొడుకు అభీష్టం చెప్పింది

సంగమేశ్వరరావు విన్నాడు

ఆదివారం ఉదయం

'సంగమేశ్వరరావు గారి ఇల్లు ఇదేనా?' ఎవరో అడిగారు.

ఇద్దరు పెద్ద మనుష్యులు వచ్చారు ఒకాయన పంచి, చొక్కా ధరించాడు మరొకాయన పాంటు, షర్టు వేసుకున్నాడు

పంచికట్టుకున్నాయనకు అరవై ఏళ్ళు పైబడి ఉంటాయి రెండో వ్యక్తి యాభయి ఏళ్ళు వయస్సున్నట్టు కన్పిస్తున్నాడు

'చూడు వినాయక ఎవరో వచ్చారు' తాయారమ్మ పిలిచింది

కుర్చీలు వేసి కూర్చో మన్నాడు వచ్చిన వారు పెళ్ళివారు

సంగమేశ్వరరావు బజారు నుండి వచ్చాడు

నమస్కార ప్రతి నమస్కారాలు పూర్తి అయ్యాయి

వినాయకరావును తనివి తీరా చూసుకుంటున్నాడు యాభయి ఏళ్ళ ఆసామీ

'వీరు ప్రసాదరావుగారు అమలాపురంలో లెక్కల మేష్టారు' పంచి కట్టుకున్నాయన చెప్పాడు

'వీరు రామేశం గారు నాకు పరిచితులు వివాహాల విషయంలో నాలాంటి వారికి సహాయపడుతూ ఉంటారు' ప్రసాదరావు చెప్పాడు.

'ప్రసాదరావు గారి అమ్మాయి పెళ్ళికూతురు. మీ దర్శనం చేసుకుందామని వచ్చాం' అలవాటు భాషలో రామేశం మొదలుపెట్టాడు.

'మీ అబ్బాయి పెళ్ళి కుమారుడని తెల్సింది. మా అమ్మాయిని మీ అబ్బాయికి ఇవ్వాలని కోరిక వీలు చూసుకుని పెళ్ళికూతుర్ని చూసుకునేందుకు రావలసిందిగా మీ అందర్నీ ఆహ్వానిద్దామని వచ్చాను' పాఠం అప్ప చెప్పినంత కంగారుగా ప్రసాదరావు చెప్పాడు

'మీ అక్కగారితో కూడా చెప్పండి' రామేశం అన్నాడు ప్రసాదరావుకు ముందర అర్థం కాలేదు. వెంటనే విషయం గుర్తించి

'పెళ్ళికుమారుని తల్లి గారితో ' అగిపోయాడు

'అలాగే!' ముక్తసరిగా సంగమేశ్వరరావు జవాబిచ్చాడు

ఎవరూ మాట్లాడటం లేదు రామేశం కలుగజేసుకున్నాడు

'మీకు ఎప్పుడు రావడం వీలు కుదురుతుందో చెప్పగలరా?'

తలుపు పక్కనుండి 'ఉత్తరం రాస్తాం మీ అడ్రస్ ఇవ్వండి' తాయారమ్మ జవాబు చెప్పింది

'వారికి పిల్లలు ఎంతమంది?' తాయారమ్మ అడిగింది

'ముగ్గురు ఇద్దరు మగపిల్లలు ఒక ఆడపిల్ల' ప్రసాదరావు చెప్పాడు

'ఏం చేస్తున్నారు మగపిల్లలు'

'పెద్దబ్బాయి ఎమ్ ఎ చదువుతున్నాడు రెండోవాడు ఇంటర్లో జేరాడు'

'పెళ్ళి కూతురు ఏమి చదువుతోంది'

'బి యెస్సీ ఆఖరి సంవత్సరం అమలాపురం ఎస్ కె బి ఆర్ కళాశాలలో చదువుతోంది'

తాయారమ్మకు సంబంధం బాగా నచ్చినట్టనిపించింది. వినాయకరావు వింటున్నాడు 'అమ్మాయి పేరు' అడిగింది.

'విద్యుల్లత'

ఎంతబాగుందో పేరు మనసులో వినాయకరావు అనుకున్నాడు

'అబ్బాయి లాగే అమ్మాయి చాలా బాగుంటుంది. కాలు పొడగరి. జంట ముచ్చటగా ఉంటుంది' రామేశం బాణం వదిలాడు

కాఫీలు అతికష్టం మీద ఒప్పించిన తరువాత తాగారు

సంగమేశ్వరరావు, తాయారమ్మ, వినాయకరావు అమలాపురం పెళ్ళిచూపులు కోసం వచ్చారు. మర్యాదస్థుల కుటుంబం అడుగులకు మడుగులొత్తుతూ ముగ్గుర్నీ బస్సుస్టాండు నుండి ఇంటికి తీసుకు వచ్చాడు ప్రసాదరావు

బస్సులో వస్తుంటే ప్రసాదరావు గురించి ఒకాయన చాలా మంచిగా చెప్పాడు తాయారమ్మ కోరిక ఒక్కటే ఆమెకు వంట చెయ్యడం అంటే బద్ధకం అయిష్టంగా వంట చేస్తుంది కోడలుకు వంట బాధ్యత అప్పగించి తనుకూడా భర్త, కొడుకుతో పాటు రుచికరమైన వంటకాలతో భోజనం చేయవచ్చని ఆమె అసలు ఆశ

పెళ్ళికూతుర్ని కూర్చో బెట్టారు

గదిలోకి నడిచి వస్తుంటే గుండెల్లోకి నడచి వస్తున్నట్టన్పించింది వినాయకరావుకు

అమ్మాయి పొందికకు సంగమేశ్వరరావు వంద శాతం మార్కులు వేశాడు


తాయారమ్మ ఆమెను తన సొంతంగా ఊహించుకుంటోంది

ప్రసాదరావు కృతజ్ఞతతో చూస్తున్నాడు


'ఏం చదువుకుంటున్నావమ్మా!' తాయారమ్మ అడిగింది

'బి యెస్సీ' తలపైకెత్తి తాయారమ్మ కేసి చూసి చెప్పింది ఆ కళ్ళల్లో నిర్మలత్వం మాత్రమే కాదు ఎంతో ఆకర్షణ ఉంది

ఇంటర్వ్యూ మొదలయింది అంతా తాయారమ్మే. వినాయకరావు, సంగమేశ్వరరావులు ప్రేక్షకులు మాత్రమే ఎన్నో విషయాలు అడిగింది. 'పాటలు వచ్చా?' 'సంగీతం నేర్చుకున్నావా?' 'ముగ్గులు



# ఈ వేమన పద్యాలు




ఇరుగుపొరుగు వారి కెనయు సంపదజూచి
తమకు లేదటన్న ధర్మమేమి
ధర్మమన్న తొల్లి తన్నుక చచ్చిరి
కర్మ ఫలము నేడు గలిగె వేమ

వేయగలవా?' 'కథలు రాయగలవా?' 'నవలలు చదువుతావా?' 'ఇల్లు బాగా సర్ది అలంకరించ గలవా?'

హాయిగా నవ్వులతో సాగుతోంది తాయారమ్మకు ఒకటే అనుమానం చదువుకున్న ఆడపిల్ల వంట చేయగలదా? ఆమె వంట చేయలేక పోతే తన ఆశలన్నీ అడియాశలైనట్లే అందుకే ఆఖరి ప్రశ్న వేసింది

'వంట చేయగలవా?'

'వంట చేయలేని వారందరకూ వండి పెట్టగలను' ఆమె అంది తాయారమ్మ సంబర పడి పోయింది విద్యుల్లత తెలివైంది తన కోరిక పసిగట్టింది తనకు వండి పెట్టగలదట

పెళ్లి చాలా బాగా జరిగింది విద్యుల్లతను చూసి

## చదువుకున్న కోడలు

తాయారమ్మ సెలక్షన్ బెస్టు అని అందరూ మెచ్చుకున్నారు

పదహారు రోజులు పండగ పూర్తయింది చుట్టాలు అందరూ వెళ్లిపోయారు.

ఆరోజు ఆదివారం భోజనాలయ్యాయి విద్యుల్లత పైపనుల్లో సహాయం చేస్తోంది

హాల్లో నల్గురూ కూర్చున్నారు

'రేపటి నుండి మనింట్లో కొత్త వంట రుచి చూడ బోతున్నారు' తాయారమ్మ అంది

ఏమిటన్నట్లు అందరూ చూశారు

'విద్యుల్లతకు వంట బాధ్యత అప్పగిస్తున్నాను' వినాయకరావు విద్యుల్లత కేసి చూశాడు తల్లికి వంట చెయడం బద్ధకం అని పదహారు రోజుల సంసార జీవితంలో విద్యుల్లతకు ఓ మధుర గడియలో మరచిపోయి చెప్పేశాడు.

'వంటచేయడం బద్ధకం అయితే ఎలా?' అప్పుడే ఆమె అంది వినాయకరావు విద్యుల్లతకుతప్పించి మిగతా గొడవలు పట్టించుకునే స్థితిలో లేడు అప్పుడు

తాయారమ్మ విద్యుల్లత కేసి చూసింది

విద్యుల్లత నవ్వింది

'రేపు ఏమి వంటకాలు చేస్తావు?' తాయారమ్మ అడిగింది

'నేను వంట చేయలేని వారికి వండి పెడతానని మొదట్లోనే మీకు చెప్పాను'

'అవును' తాయారమ్మ అంది

'మామయ్య గార్కి, నా శ్రీవారికి వంట చేసి పెడతాను. వారిద్దరూ వంట చేయలేరు కాబట్టి' విద్యుల్లత అంది

తాయారమ్మ నెత్తిన పిడుగు పడినట్లయింది

'మరి నేనూ వంట చేయలేక పోతున్నాను' తాయారమ్మ అంది

'వంట చేయలేక పోవడం వేరు వంట చేయలేని వారంటే వంట రానివారని అర్థం నాకు వంట వచ్చు కాని నాకు నేను వండుకోను నాకు వంట ఎవరు చేస్తారు?' విద్యుల్లత అడిగింది

'నువ్వెందుకు వండుకోవు?' తాయారమ్మ ప్రశ్నించింది

'చెప్పాను గదా అత్తయ్యగారు! నేను వంట రాని వారికే వంట చేస్తాను వంట వచ్చిన వారికి వంట చెయ్యను మరి నాకు ఎవరు వంట చేస్తారు?' మళ్లీ అడిగింది

తాయారమ్మకు చాలా కోపం వచ్చింది కొడుకు, భర్త వినోదం చూసినట్లు ఆనందిస్తున్నారు

మొదటి సారిగా చదువుకున్న కోడలు విద్యుల్లత ఇస్తున్న షాక్ట్రీట్‌మెంట్ తీసుకుంటోంది

పనిబద్ధకం ఎంత కొంప ముంచింది

ఎవరో వచ్చి సహాయం చేస్తారనుకుని ఎంత భ్రమించింది

ఎంతో అణుకువగా ఉంటున్న కొత్త కోడలు చేతిలో కాజాలు తింది

చదువుకున్న కోడలు,చదువుకోని అత్తగారు

లెఖ్ఖల్లో మనిషి లెక్కల మాష్టారు వియ్యంకుడు

తనెవరికి లెఖ్ఖ సొంత మనుషులే లెఖ్ఖ చేయటంలేదు

తాయారమ్మ నిర్ణయానికి వచ్చేసింది. భర్త, కొడుకు చెప్పలేని పాఠాన్ని చదువుకున్న కోడలు క్షణంలో చెప్పేసింది

'నేనే మీ అందరకూ వంట చేసి పెడతాను నువ్వు మాత్రం నాలా బద్ధకంతో స్నేహం చేయకు' తాయారమ్మ ఏడవలేక నవ్వలేక అంది

'అత్తయ్య గారూ! నేను తమాషాకు అన్నాను అందరికీ నేనే వంట చేసి పెడతాను' అన్నది విద్యుల్లత మరోసారి అందరూ నవ్వుకున్నారు. □